వినియోగిస్తే ఓటు.. విస్మరిస్తే చేటు..!

భద్రాచలం : 250 మీటర్ల జాతీయ జెండాతో ప్రదర్శన చేస్తున్న మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్టు, విద్యార్థులు

అశ్వారావుపేట: విద్యార్థుల మానవహారం

బూర్గంపహాడ్ : : ఓటు ఆవశ్యకతపై తీర్చిదిద్దిన రంగవల్లులు

ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజలు, విద్యార్థులు

ఇల్లెందు: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

దమ్మపేట: ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

- ఓటు.. రాజ్యాంగం మనకు ప్రసాదించిన శక్తివంతమైన హక్కు..
- ఓటు.. మన భవితను మనమే నిర్ణయించుకునే చక్కటి మార్గం..
- ఓటు.. మన పాలకులను మనమే ఎన్నుకునే సువర్ణావకాశం..
- ఓటు.. దుష్ట పాలకులను తుదముట్టించే పదునైన కత్తి..
- చేటు.. పైవన్నీ మర్చిపోయి, ఓటును విస్మరిస్తే మిగిలేది ఇదొక్కటే..!

ఇలా.. ఓటు హక్కు ప్రాధాన్యాన్ని గుర్తించాలంటూ, మన భవితను మనమే నిర్ణయించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ జిల్లావ్యాప్తంగా శనివారం 'ఓటరు దినోత్సవం' జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు.. ఇలా అందరూ కలిసి ప్రదర్శనలు, మానవహారాలు నిర్వహించారు. 'ఓటు హక్కును వినియోగిస్తాం.. అందరూ వినియోగించుకునేలా కృషి చేస్తాం' అంటూ వారంతా ప్రతిజ్ఞ చేశారు. - 'నమస్తే' నెట్‌వర్క్

కాసాని ఐలయ్య కన్నుమూత

నివాళులర్పిస్తున్న నాయకులు

కొత్తగూడెం టౌన్, జనవరి 25: సీపీఎం నేత కాసాని ఐలయ్య శనివారం మధ్యాహ్నం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో గుండెపోటుతో కన్నుమూశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియలు సుజాతనగర్‌లో ఆదివారం జరుగుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు.

ఇల్లెందు, జనవరి 25: కాసాని ఐలయ్యకు సీపీఎం ఇల్లెందు కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ తదితరులు నివాళులర్పించారు. స్థానిక ఏలూరి భవనంలో జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. ఐలయ్య ఉద్యమ జీవితాన్ని వివరించారు. నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, ఖాదర్, బోస్, సర్వన్, లక్ష్మి, సంధ్య, మరియ పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, జనవరి 25: సీపీఎం సీనియర్ నాయకుడు కాసాని ఐలయ్య మరణం పార్టీకి తీరని లోటని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాకలోని కార్యాలయంలో ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నిట్టా దుర్గారావు,** S/o. **రామకృష్ణ, వయస్సు** : 38 సం॥లు, **వృత్తి** : ప్రైవేటు ఉద్యోగి, **నివాసం:** ఇ.నెం. 5-24, పాకలగూడెం గ్రామము, పార్కులగండి గ్రామ పంచాయితీ, ధమ్మపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

'C' షెడ్యూలు వాటా ఆస్తి మనలో నెం.3వ వారికి రాబడిన వివరములు : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం సబ్ రిజిస్ట్రారు కొత్తగూడెం జిల్లా, పట్వారిగూడెం రెవిన్యూ గ్రామము, పార్కులగండి గ్రామ పంచాయితి పరిధిలో చేరిన పాకలగూడెం గ్రామము యందు ఇ.నెం. 3-52 దాఖలా ఆర్.సి.సి. బిల్డింగ్ అందుకు అనుభందమైన ఖాళీ స్థలం మొత్తం వైశాల్యం. 304.88 చదరపు గజములు / 254.92 చదరపు మీటర్లు, ఆర్.సి.సి. బిల్డింగ్ కట్టుబడి 596.0 చదరపు అడుగులు, **డాక్యుమెంట్ నెం: 5200/2024,** గల ఆస్తికి హద్దులు : **తూర్పు:** కారం వెంకటమ్మ గారి ఇల్లు, **పడమర** : కుడిమ వెంకటమ్మ గారి ఇల్లు, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం:** కారం శ్రీరాములు గారి ఇల్లు.

ఇట్లు : **గంధ్ర దీనదయాళ్**
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : **9848578963**

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ classifieds

WANTED

★ **త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాలుగు సంక్షేమ పథకాలు నేడు ప్రారంభం

అశ్వారావుపేట (ములకలపల్లి), జనవరి 25: నాలుగు సంక్షేమ పథకాల అమలు ఆదివారం ప్రారంభమవుతుంది. ఇందుకోసం అశ్వారావుపేట మండలం పాత రెడ్డిగూడెం, ములకలపల్లి మండలం చాపరాల పల్లి గ్రామాలను అధికారులు ఎంపిక చేశారు. అర్హుల జాబితాలను అధికారులు శనివారం రాత్రి వరకు గోప్యంగా ఉంచారు.

అన్నపురెడ్డిపల్లి, జనవరి 25: నాలుగు పథకాల అమలును మండలంలోని ఊటుపల్లి పంచాయతీలో ఆదివారం ఎమ్మెల్యే జారే ఆదినిరాయణ ప్రారంభిస్తారని ఎంపీడీవో మహాలక్ష్మి క ప్రకటనలో తెలిపారు. అర్హులందరికీ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేస్తారని పేర్కొన్నారు.

చుంచుపల్లి, జనవరి 25: మండలంలోని పెనుబల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అధికారులు ఎంపిక చేశారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అందిస్తారు. ఎంపిక జాబితాను శనివారం రాత్రి వరకు అధికారులు గోప్యంగా ఉంచారు.

పాల్వంచ రూరల్, జనవరి 25: మండలంలోని తోగ్గూడెం పంచాయతీని అధికారులు ఎంపిక చేశారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాపై ఈ గ్రామసభలో గ్రామస్తుల నుంచి ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. ఇందిరమ్మ ఇండ్లను 34 మందికి, ఆత్మీయ భరోసాకు 113 మందిని, రైతు భరోసాను 153 మందికి, కొత్త రేషన్ కార్డులను 52 మందికి ఇవ్వనున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి వివరించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

కలెక్టర్ నుంచి బహుమతి అందుకుంటున్న వర్షిత

బహుమతులు అందుకుంటున్న విద్యార్థినులు

దమ్మపేట, జనవరి 25: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో నిర్వహించిన జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీల్లో మండలంలోని పట్వారిగూడెం పాఠశాల 9వ తరగతి విద్యార్థిని మూడవ స్థానంలో నిలిచింది. ఆమెకు బహుమతిని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రదానం చేశారు. ఆమెను ఎంఈవో, పాఠశాల హెచ్ఎం కీసరి లక్ష్మి, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

కొత్తగూడెం గణేష్ టెంపుల్, జనవరి 25: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో జరిగిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వక్తృత్వ పోటీల్లో సిద్దార్థ్, మాన్విత్; వ్యాస రచన పోటీల్లో రేయాన్, షరీఫ్ విజేతలుగా నిలిచారు. వారికి బహుమతులను కలెక్టర్ ప్రదానం చేశారు.

25జెపిఎల్ఎన్‌రూరల్2- కలెక్టర్ నుంచి బహుమతులు అందుకుంటున్న విద్యార్థినులు

విద్యార్థులను బహుమతులు ప్రదానం

పాల్వంచ రూరల్, జనవరి 25: ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో మండలంలోని జగన్నాథపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు స్రవంతి, యేసుమణి ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వీరికి బహుమతులను కలెక్టర్ జితేష్.వి పాటిల్ ప్రదానం చేశారు. ఎంఈవో శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు బాలు, శ్రీనివాస్, పాపారావు, కావూరు శ్రీనివాస్, భవానీ దేవి, దుర్గాశైలజ, మణి, మాధవి పాల్గొన్నారు.

'మొక్కల'కు ఢిల్లీ నుంచి ఆహ్వానం

మొక్కల రాజశేఖర్‌ను అభినందిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం టౌన్, జనవరి 25: ప్రధాని నరేంద్రమోదీ నుంచి 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో ప్రశంసలు, అభినందనలు అందుకున్న వారికి ఆదివారం ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు ఆహ్వానం అందింది. వారిలో జిల్లాకు చెందిన సింగరేణియన్, ప్రకృతి ప్రేమికుడు 'మొక్కల' రాజశేఖర్ ఉన్నారు. ఆయనతోపాటు భార్య కల్పన, కుమార్తె గాయత్రికి కూడా ఆహ్వానం అందింది. ఆయన శనివారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాజశేఖర్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్ జీఎం దామోదర్, సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడు రాజీవ్‌కుమార్ అభినందించారు.

ముద్దాయిలకు న్యాయ సేవలపై అవగాహన

ఇల్లెందు, జనవరి 25: నిరుపేద ముద్దాయిలకు కోర్టు ద్వారా ఉచిత న్యాయ సేవలపై ఇల్లెందు మండల న్యాయ సేవాసమితి చైర్మన్ కీర్తిచంద్రికారెడ్డి శనివారం ఇల్లందు సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. నిరుపేద ముద్దాయిలకు కోర్టు ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి కాంపల్లి ఉమామహేశ్వరరావు, జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ట్రాక్టర్

దుమ్ముగూడెం, జనవరి 25: ట్రాక్టర్ అదుపు తప్పి ఓ విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటన మండల పరిధిలోని నడికుడిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాచలం వెళ్తున్న ట్రాక్టర్ నడికుడి ప్రధాన రహదారి వద్ద ఒక్కసారిగా అదుపు తప్పి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజన్ భాగం రెండుగా విడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ట్రాక్టర్ ఇంజన్ భాగం మొత్తం పూర్తిగా ధ్వంసమైంది.

గురుదేవ్ విద్యాలయం వార్షికోత్సవం

చర్ల, జనవరి 25: గురుదేవ్ విద్యాలయం వార్షికోత్సవ సంబురాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరుగనున్న ఈ సంబురాలను మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మొదటి రోజు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్‌జివి ప్రసాద్ పాఠశాల విధి విధానాలను వివరించారు.

గణతంత్ర వేడుకలకు మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్స్

భద్రాచలం, జనవరి 25: ఐటీడీఏ కార్యాలయంలో ఆదివారం జరిగే గణతంత్ర వేడుకలకు ఐటీడీఏ పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి గిరిజన విద్యార్థులకు శనివారం ఐటీడీఏ ఏపీవో డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్స్ నిర్వహించారు. 183 మంది విద్యార్థులు ఈ రిహార్సల్స్‌లో పాల్గొన్నారు. అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలో గణతంత్ర వేడుకలకు సంబంధించి అధికారులతో ఏపీవో సమావేశం నిర్వహించారు. సున్నం రాంబాబు, గోపాలరావు, చలపతి, తారాచంద్, నాగులు, వెంకటేశ్వరరావు, రమ, మహాలక్ష్మి, విద్యార్థులు, ఉదయ్‌కుమార్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్‌రావు, పవర్ వేణు, హరి కృష్ణ, మేనేజర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

చుంచుపల్లి, జనవరి 25: జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను పోలీసులు శనివారం నిర్వహించారు. రామవరం బేతనియా వద్ద దీనిని టూ టౌన్ సీఐ కుమారస్వామి, ఎస్సై శ్రీనివాస్ నిర్వహించారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

రామవరం, జనవరి 25: జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం డైరీని, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. టీఎన్‌జీవో అధ్యక్షుడు రామారావు, కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్‌కుమార్, వంశీకృష్ణ, మైనార్టీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ అల్లాబేగ్ తదితరులు పాల్గొన్నారు.

మెచ్చా పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మెచ్చా

దమ్మపేట, జనవరి 25: మండలంలో7ని బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం పరామర్శించారు. నాయకులు దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, రెడ్డిమళ్ల నాగయ్య, కొర్సా వెంకటేష్, శ్రీరాముల చక్రధర్‌రావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

టేకులపల్లి, జనవరి 25: ఇల్లెందులో ఈ నెల 31న సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రెండో మహాసభ జరగనుంది. దీని ప్రచార కరపత్రాన్ని టీయూసీఐ ఏరియా కార్యదర్శి జర్పుల సుందర్, సంఘంనాయకుడు షేక్ షఫీ శనివారం స్థానిక సింగరేణి హైటెక్ కాలనీ సివిల్ ఆఫీస్ మస్టర్ అడ్డా వద్ద ఆవిష్కరించారు. ఈ నెల 31న ఇల్లెందులోని ఎల్లన్న భవనంలో జరిగే సభను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.

వాహనాల తనిఖీ

టేకులపల్లి, జనవరి 25: టేకులపల్లిలో శనివారం రాత్రి వాహనాలను సీఐ తాటిపాముల సురేష్ తనిఖీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయవద్దని డ్రైవర్లను కోరారు.

సింగరేణి ఉత్తమ ఉద్యోగులు వీరే

ఇల్లెందు రూరల్, జనవరి 25: సింగరేణి ఇల్లెందు ఏరియా ఉత్తమ ఉద్యోగులను యాజమాన్యం శనివారం ప్రకటించింది. వీరిలో మొల్ల చిన్నయ్య (జేకే 5 ఓసీ ఈఅండ్ఎం ఎస్ఈ), కె.రవీంద్రబాబు (ఎల్క్ట్రీషియన్, జేకే 5 ఓసీ), కొచ్చర్ల ప్రభాకర్ (ఈపీ ఆపరేటర్, జేకే 5 ఓసీ), ముడుసు నర్సయ్య (అసిస్టెంట్ చైన్‌మెన్, జేకే ఓసీ 5), గుగులోత్ అనిల్ (హెడ్ ఓవర్‌మెన్, కేవోసీ-2), షేక్ సర్వర్ (ఎంవీ డ్రైవర్, కేవోసీ-2) ఉన్నారు.

యూనిఫాం అందజేత

కొత్తగూడెం గణేష్ టెంపుల్, జనవరి 25: పట్టణంలోని 16వ వార్డు గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం యూనిఫాంను కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి పంపిణీ చేశారు. వీటిని సుమంగళి క్రియేషన్స్ కొత్తగూడెం అధినేత తాటిపల్లి రోహిత్‌బాబు సమకూర్చారు. హెచ్ఎం ఖాసీం పాషా, టీచర్లు నెహ్రూ, శ్రావణి పాల్గొన్నారు.

పాఠశాలకు ఆర్‌వో ప్లాంట్ అందజేత

పాల్వంచ, జనవరి 25: పాల్వంచ మండలంలోని జడ్పీహెచ్ఎస్ కొమ్ముగూడెం పాఠశాలకు మంచినీటి కోసం ఆర్‌వో ప్లాంట్‌ను గణిత ఉపాధ్యాయురాలు పర్చా సత్యశ్రీదేవి, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శనివారం ఏర్పాటు చేయించారు. దీనిని డీఈవో వెంకటేశ్వరచారి ప్రారంభించారు.

భగత్‌సింగ్ నగర్‌గా నామకరణం

కొత్తగూడెం అర్బన్, జనవరి 25: గృహలక్ష్మి పథకం కింద పాత కొత్తగూడెంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రాంతంలో 75 గజాల స్థల ప్రాంగణానికి భగత్‌సింగ్ నగర్‌గా నామకరణ బోర్డును మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి శనివారం ఆవిష్కరించారు. సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉత్తమ బీఎల్‌వోగా కృష్ణవేణి

కొత్తగూడెం అర్బన్, జనవరి 25: రాష్ట్రస్థాయిలో ఉత్తమ బూత్ లెవల్ ఆఫీసర్(బీఎల్‌వో)గా కొత్తగూడెం పట్టణానికి చెందిన సామల కృష్ణవేణి ఎంపిక య్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ఆమెకు అవార్డును గవర్నర్ జిష్ణుదేవ వర్మ, రాష్ట్ర ఎన్నికల ముఖ్య కమిషనర్ సుదర్శన్ రెడ్డి ప్రదానం చేశారు.

పద్మావతి ఖని సందర్శన

రామవరం, జనవరి 25: సింగరేణి కొత్తగూడెం ఏరియా పద్మావతి ఖనిని జీఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస్ శనివారం సందర్శించారు. అధికారులు వెంకటేశ్వరరావు, శ్రీరమేష్, శ్యాం ప్రసాద్, కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, జనవరి 25: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు అందజేశారు.

నిత్యాన్నదానానికి భక్తుల వితరణ

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి దాతలు వితరణ అందజేశారు. ఏపీలోని కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన సర్వసూరి శాస్త్రి, రామలక్ష్మి దంపతులు రూ.1.50 లక్షలు వితరణగా అందజేశారు. మధిరకు చెందిన శ్రీరంగ వెంకటేశ్వర్లు, సుగుణవతి దంపతులు రూ.100116 అందజేశారు.

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఫిషరీస్ డైరెక్టర్

స్వామివారి సన్నిధిలో ఫిషరీస్ డైరెక్టర్, సివిల్ సప్లై జాయింట్ సెక్రటరీ ప్రియాంక అల

భద్రాచలం, జనవరి 25: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారిని శనివారం రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్, సివిల్ సప్లై జాయింట్ సెక్రటరీ ప్రియాంక అలా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆమెకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద, గర్భగుడిలో ఆమె పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

మణుగూరు టౌన్, జనవరి 25: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 9.30 గంటలకు బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం కొత్తగూడెంలో జెండా ఆవిష్కరణ ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెలిపారు. అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేత

మణుగూరు టౌన్, జనవరి 25: మణుగూరు పట్టణంలో అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం నేపథ్యంలో ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజజేశారు.

జాతీయ స్థాయి పోటీల్లో మాంటిస్సోరి విద్యార్థి ప్రతిభ

మణుగూరు టౌన్, జనవరి 25: జాతీయస్థాయి చెస్ పోటీల్లో మణుగూరు సత్య భాస్కర్ మాంటిస్సోరి స్కూల్ విద్యార్థి టీవీ సాత్విక్ సత్తా చాటాడని ప్రిన్సిపాల్ ఐజాక్ థామస్ శనివారం తెలిపారు. ఏపీలోని పెద్దాపురంలో ఆలిండియా చెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు జరిగిన అండర్ 9 కేటగిరిలో 13వ జాతీయ స్థాయి స్కూల్స్ చెస్ చాంపియన్ షిప్‌లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. పూణెలో జరిగిన 37వ నేషనల్ చెస్ చాంపియన్ షిప్‌లో జాతీయ స్థాయిలో 28వ స్థానం కైవసం చేసుకున్నాడు.

డిజిటల్ మోసాలపై వినియోగదారులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

మణుగూరు టౌన్, జనవరి 25: వినియోగదారులు తమ బ్యాంకు లావాదేవీలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితర వాటిపై జాగ్రత్తగా ఉండాలని బ్యాంకు అధికారులు సూచించారు. శనివారం మణుగూరు బస్టాండ్‌లో ప్రయాణీకులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. మన ఐడీ, పాస్‌వర్డ్‌ను ఇతరులతో పంచుకోవద్దని, పబ్లిక్ ప్రదేశాల్లో ఆన్‌లైన్ బ్యాంకింగ్ లావాదేవీలను నిర్వహించకూడదని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

వ్యాసరచన పోటీల్లో భవ్యశ్రీ ప్రతిభ

భద్రాచలం, జనవరి 25: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వక్తృత్వ, డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం బహుమతులు అందజేశారు. భద్రాచలం కొర్రాజులగుట్ట పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కంచర్లపల్లి భవ్యశ్రీ వ్యాసరచనలో ప్రతిభ కనబర్చడంతో కలెక్టర్ జిల్లా స్థాయి బహుమతి అందజేశారు.

వ్యాస రచన విజేతలకు బహుమతులు

ఇల్లెందు రూరల్, జనవరి 5: విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సింగరేణివ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఇల్లెందు ఏరియా ఉద్యోగులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. 'సమగ్రత-సంస్కృతి-పురోభివృద్ధి' అంశంపై నిర్వహించిన ఈ పోటీలో మొదటి బహుమతికి కేఓసీ-2 శాంప్లింగ్ మజ్దూర్ వి.వికాస్, ద్వితీయ బహుమతికి కేవోసీ-2 ఉద్యోగి బి.కిషోర్ ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవంలో వీరికి బహుమతులను ఇల్లెందు ఏరియా జీఎం కృష్ణయ్య ప్రదానం చేస్తారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేత

మణుగూరు టౌన్, జనవరి 25: మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం మణుగూరులోని దివ్యాంగులకు ఉచిత రాయితీ బస్ పాస్‌లను అందించారు. మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యాంసుందర్, సీఐ సతీష్‌కుమార్, ఆర్టీసీ సీఐ కనకదుర్గల చేతుల మీదుగా వీటిని అందించారు. మేము సైతం చారిటబ